Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 206 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 27 మార్చి 2026





## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం

కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం

96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు

వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు

ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

## అమరావతి తీర్మానం ఓ డ్రామా



ప్రజలను మభ్య పెట్టే ఎత్తుగడ

రైతులను నిండా మించి మభ్య పెట్టారు

అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించే యత్నం

అసెంబ్లీ తీర్మానం సరే..మండలిలో ఎందుకు చేయడం లేదు

మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేసిన వైసిపి నేత సజ్జల

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

హైదరాబాద్:తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.

ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్– డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు.



## మార్కాపురంలో మృత్యు ఘోష

మార్కాపురం బస్సు ప్రమాదం దారుణం బాధ్యతలపై చర్యలు తప్పవన్న మంత్రి మండిపల్లి



•మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

•టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం

•13మంది ప్రయాణికుల మృతి

•పలువురికి తీవ్ర గాయాలు

మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పన పరిహారం క్షగాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం

ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్



## ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం

నేటు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు.

## గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం

విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం

సిఎంఆర్‌ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు

అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం

అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి



# మార్కాపురంలో మృత్యుఘోష

మార్కాపురం: మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది




ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య

(60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు.

బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

# భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

భద్రాచలం: శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.?

# ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

## మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్: రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు



అమరావతి: రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ

ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# అమరావతి తీర్మానం ఓ డ్రామా

అమరావతి: అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఇది ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ఎత్తుగడ అని సజ్జల ధ్వజమెత్తారు. అమరావతి కోసం అసెంబ్లీలో చంద్రబాబు తీర్మానం పెట్టడంపై సజ్జల అనేక ప్రశ్నలు సంధించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి పేరిట అవినీతి నుంచి, రైతులకు పరిష్కారం కాని అంశాల నుంచి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? , ఎవరు అభ్యంతరం చెప్పారు, ఎవరు అడ్డంకులు చెప్పారన్న దానికి చంద్రబాబు వివరణ ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి, అంతా చేసేశానని చంద్రబాబు చెప్పుకోవాలని అనుకుంటున్నారు. అసెంబ్లీతో పాటు, మండలిని కూడా సమావేశపరచాలి కదా?, కానీ, అమరావతి లో చంద్రబాబు అవినీతి, వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నిస్తారనే మండలిని పిలవటం లేదా అని నిలదీసారు. శాశ్వత రాజధానిని నిర్మించి, ప్రజలకు వేగంగా అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన చంద్రబాబు ఎప్పుడూ చేయలేదు, అలాకాకుండా రాజధాని అంశాన్ని శాశ్వత కామధేనువుగా మార్చాడు, అమరావతిలో చంద్రబాబు అవినీతి యజ్ఞం చేస్తున్నారు' అని సజ్జల మండిపడ్డారు. ఈజధాని విషయంలో చంద్రబాబుకు ఆచరాణాత్మక ధోరణి ఇప్పటికీ లేదు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధి వికేంద్రీకరణలో అమరావతికీ స్థానం ఉంది, అయితే ఇదంతా గతంలో జరిగిన పరిణామాలు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చారు, వచ్చాక కూడా ఏమీ చేయడం లేదు. చంద్రబాబు ఊహాజనిత రాజధాని, దానికయ్యే ఖర్చు ఎంత అవుతుంది అన్నదానిపై మేం ప్రశ్నలు వేశాం. అంతే తప్ప అమరావతి ప్రాంతానికి ఎప్పుడూ జగన్ వ్యతిరేకం కాదు. అందుకనే 2019లో అధికారంలోకి రాకముందే జగన్ ఇక్కడ ఇల్లు కట్టుకున్నారు. అమరావతి ప్రాంతానికి వైఎస్సార్‌సీపీ ఆ రోజూకాని, ఈ రోజుకాని ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. మేం అభ్యంతరం వ్యక్తం చేసేది అవినీతి మీద, దోపిడీ మీద. రైతుల సమస్యలను ఇప్పటికీ పరిష్కరించలేదు. పిల్లల పెళ్లిళ్లు కూడా రైతులు చేయలేకపోతున్నారు.

చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కనీస మౌలిక సదుపాయాల కోసం రూ.2 లక్షల కోట్లు కావాలి. 2014-19లో ఐదేళ్లలో ఖర్చు చేసింది రూ.5వేల కోట్లే. ఇప్పుడు కూడా చేసింది ఏమీ లేదు. ఇప్పుడు చదరపు అడుగుకు రూ.19వేల వరకూ పెంచారు. అమరావతిలో పాత బిల్డింగులు కాక, ఈ రెండేళ్లలో కొత్తగా కట్టారా?, మళ్లీ డిజైన్ల పేరిట రూ.400 కోట్లు ఖర్చుచేస్తున్నారు. 2018లో టెండర్లు ఖరారై, పనులు ప్రాంభమైన వాటికి కూడా మళ్లీ టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లతో గూడు పుఠానీ చేశారు. అందరికీ 4శాతం కంటే ఎక్కువ టెండర్లు ఖర్చు పెట్టారు. చంద్రబాబు తీరును చూసి, అమరావతి పేరిట చేసిన దోపిడీని చూసి రాష్ట్రం భయపడతోంది. చంద్రబాబు సృష్టించిన అవినీతి ఊబిలో రాష్ట్రం ఎక్కడకు పోతుందో తెలియడంలేదు. ప్రజల సొమ్ము, రాష్ట్ర వనరులను పీల్చి పిప్పిచేస్తున్నారు. ప్రజల భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును చీకట్లో పెడుతున్నారు. అమరావతి గురించి ఆర్టీఐ కింద ప్రశ్నలు వేసినా సమాచారం ఇవ్వడంలేదు. అమరావతి పనుల్లో ఎక్కడా పారదర్శకత లేదు. ఈ విడతలో రూ.9వేలకోట్లు తెచ్చి, రూ.5వేల కోట్లు మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చారు. సుమారు 47వేల కోట్లకు శాంక్షన్లు ఇచ్చారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే.. అమరావతికి వ్యతిరేకం అని ముద్ర వేస్తున్నారు. ఈజధాని ప్రాంతానికి కనెక్టివిటీకోసం ఏమైనా చేశారా?, ఇప్పటికీ కరకట్ట రోడ్డే కదా గతి. వచ్చినా వెస్టర్న్ బైపాస్ కూడా పూర్తిచేసింది వైఎస్సార్‌సీపీ హయాంలోనే కదా. పనులు ఏమీ చేయకపోయినా, ప్రజలను నిరంతరం భ్రమల్లో పెట్టాలన్నదే చంద్రబాబు ప్లాన్. మొదటి రోజు నుంచి ఇప్పటివరకూ అమరావతి విషయంలో వివరాలు ప్రభుత్వం బయటపెట్టగలదా?, మొదటి విడత భూములు తీసుకున్న రైతులకే ఏమీ చేయలేదు. కాని, రెండో విడత అంటూ మళ్లీ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అమరావతిలో జోరుగా జరుగుతున్న పనులు కేవలం చంద్రబాబు ఇల్లు మాత్రమే. అమరావతి పేరుమీ అప్పులు తెస్తున్నారు, మొబలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తున్నారు, కమీషన్లు కొట్టేస్తున్నారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను ఎందుకు అభివృద్ధి చేయడం లేదు?, దీనికి ఎవరు అడ్డుపడ్డారు.

చెరువుల్లో కూడా రైతులకు ప్లాట్లు ఇచ్చి వారిని నట్టేటా ముంచారు. ఎవరైనా దీన్ని ప్రశ్నిస్తే.. మళ్లీ వారిమీద ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబుకు ఇన్‌కంట్యాక్స్ నోటీసులు అమరావతి పనుల కమీషన్లకు సంబంధించే వచ్చాయి. రూ.2వేల కోట్ల అవినీతిపై ఆరోజు ఇన్‌కంట్యాక్స్ నోటీసులు వచ్చాయి. చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌కు కమీషన్లు, లంచాలు వెళ్లాయని ఆ నోటీసుల్లో ఉంది. ఈ నోటీసులపై విచారణ ఆగిపోయింది. అమరావతిలో చంద్రబాబు అవినీతికి నిదర్శనానికి ఈ నోటీసులే. అమరావతి నిర్మాణాలు, అంచనాలు, అప్పులు చూస్తే ప్రజల గుండెలు అదిరిపోతున్నాయి. సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అంటూనే అప్పులు చేస్తున్నారు. అమరావతిలో చంద్రబాబు. కట్టాలనుకుంటున్న భవనాల నిర్వహణ ఖర్చులు వింటేనే ప్రజలకు భయం వేస్తోంది. ఆచరాణాత్మకంగా, వాస్తవిక దృక్పథంతో చంద్రబాబు ఆలోచన లేదు. పనులు కన్నా, భ్రమలను కలిగించడమే చంద్రబాబు ఉద్దేశం. చంద్రబాబు గతంలో చెప్పిన హైపర్ లూప్ ఏమయ్యింది?, అమరావతిలో ఒలింపిక్స్ ఏమయ్యాయి?' అని సజ్జల ప్రశ్నించారు. అమరావతి పేరుతో రైతుల సమస్యల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని విమర్శించారు. అందుకే 2019 లో అధికారంలోకి రాకముందే మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి ఇక్కడ ఇల్లు కట్టుకున్నారని తెలియజేశారు. అమరావతి కోసం తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. అసెంబ్లీతో పాటు, మండలిని కూడా సమావేశపరచాలని కదా? అని అన్నారు. రాజధాని పేరుతో చంద్రబాబు చేస్తున్న దోపిడీపైనే వైసిపి అభ్యంతరం చెప్పింది అని అన్నారు. ప్రజల్ని మభ్య పెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ఎత్తుగడ అని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

## సిఎంతో సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం భేటీ

హైదరాబాద్:తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం కలిసింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను నిఖిల్ డే ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ భేటీలో సమాలోచనలు జరిగాయి. అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.రాజస్థాన్ ప్రభుత్వం చేపడుతున్న జన్ సూచన పోర్టల్ తరహాలో తెలంగాణ లోనూ 'ప్రజా సూచన పోర్టల్ ' ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే చోటఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. ఐటీ శాఖ ద్వారా ఈ పోర్టల్ ను అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్ ను నిఖిల్ డే ప్రశంసించారు. ఈ బిల్ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు దాన కిషోర్, వి. శేషాద్రి, బి. అజిత్ రెడ్డి, మాణిక్ రాజ్, దివ్య దేవరాజన్, వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం



హైదరాబాద్:గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు.

# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

## పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోదీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హార్మూజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# శాసనసభ్యులకు క్రీడా పోటీలు

హైదరాబాద్: రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్టేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత

ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జలమే జీవనాధారం..

**పొదుపుగా వాడకపోతే భవిష్యత్తు అంధకారమే!..**
**జల సంరక్షణతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం -- జన విజ్ఞాన వేదిక పిలుపు...**
**రేణిగుంట ఉత్తేజిత మార్చి 26.**



జలం ప్రాణ కోటికి జీవనాధారం... జలం సంరక్షణ వారోత్సవాల సందర్భంగా జనవిజ్ఞాన మండల కార్యదర్శి కుప్పుస్వామి, అధ్యక్షులు అల్లాబక్ష లు జల సంరక్షణ అవకాశాలు గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా కుప్పుస్వామి మాట్లాడుతూ.. ధనాపేక్షతో చమురు కోసం యుద్ధాలు చేసే బడా దేశాన్ని నేతలు జల సంరక్షణ కోసం ఆలోచించాలి భవిష్యత్తులో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి. ఈ సంవత్సరం జల దినోత్సవం నేపథ్యం వాటర్ అండ్ జటర్ ఎక్కడ బీరు పుష్కలంగా లభిస్తుంది అక్కడ లింగ సమానత్వం ఉంటుంది. 2030 సంవత్సరానికి మీరు పారిశుధ్య లో సుస్థిర అభివృద్ధి సాధించా లని" తెలియజేశారు. అల్లాబక్ష మాట్లాడుతూ " తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కునేందుకు జన విజ్ఞాన వేదిక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు. సైన్స్ టీచర్ విజయ మాట్లాడుతూ " నీటిని విచ్చలవిడిగా వాడకం వల్ల నీరు మాయమౌతుంది .కనుక నీటిని పొదుపుగా వాడి రక్షించు కోవాలన్నారు. అనంతరం ప్లే కార్డులతో నినదించారు.

# రేణిగుంట మండలంలో ముమ్మరంగా ఇంటి పన్ను వసూళ్లు,....

**9 పంచాయతీల్లో వంద శాతం లక్ష్యం పూర్తి చేసినట్లు వెల్లడించిన ఈపీఓఆర్డీ ప్రభు రావు....**
**రేణిగుంట ఉత్తేజిత మార్చి 26.**

?తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో ఇంటి పన్ను వసూళ్ల ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోంది. జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి జారీ చేసిన ఆదేశాటల మేరకు, ఈపీఓ ఆర్ డి ప్రభు రావు పర్యవేక్షణలో మండలంలోని పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలోని మొత్తం 19 గ్రామ పంచాయతీలకు గానూ, ఇప్పటికే 9 పంచాయతీలు 100 శాతం ఇంటి పన్నును వసూలు చేసి రికార్డు సాధించాయి. మరో 4 పంచాయతీలు 90 శాతం వసూళ్లను పూర్తి చేయగా, మిగిలిన 6 పంచాయతీలు కూడా 90 శాతం మార్కును చేరుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి.

?ఈ సందర్భంగా ఈపీఓఆర్డీ ప్రభు రావు మాట్లాడుతూ, ఏర్పేడు మరియు రేణిగుంట మండలాల పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేస్తూ, రేణిగుంట పంచాయతీలో పన్ను వసూళ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు తెలిపారు. రేణిగుంటలోని అన్ని పంచాయతీల్లో 100% శాతానికి చేరుకునే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా రేణిగుంట మేజర్ పంచాయతీ కావడంతో ఇక్కడ పన్నుల వసూలు సవాలుతో కూడుకున్నదైనప్పటికీ, ఇన్చార్జ్ బాధ్యతలు



నిర్వహిస్తున్న ఈఓ రమేష్ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా రేణిగుంట మేజర్ పంచాయతీలో 86.5 శాతానికి పైగా వసూళ్లు సాధించావని. రేణిగుంట పంచాయతీలో త్వరలోనే 100 శాతం లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కరకంబాడి పంచాయతీలో కూడా ప్రస్తుతం 91.5 శాతం వసూళ్లు పూర్తయ్యాయని, అతి త్వరలోనే అక్కడ కూడా 100 శాతం మార్కును నమోదు చేస్తామని అధికారులు వెల్లడించారు.

# వృద్ధాశ్రమానికి విద్యుత్ వెలుగులు...?

**వృద్ధుల కష్టాలను తీర్చిన దాతృత్వం....ఇన్వర్టర్ విరాళంగా అందజేసిన ఫేమ్ ఫౌండేషన్ మానవత్వం...**
**ఏర్పేడు ఉత్తేజిత మార్చి 26.**



పాపానాయుడుపేట ఆశ్రమంలో ఇన్వర్టర్ ప్రారంభంస్థానిక వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఫేమ్ సేవా సంస్థ అధినేత అబ్దుల్ రహీం తమ సేవాభావాన్ని చాటుతూ ఆశ్రమానికి ఒక విద్యుత్ నిల్వ పరికరాన్ని (ఇన్వర్టర్) విరాళంగా అందజేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు వృద్ధులు చీకటిలో ఎదుర్కొనే ఇబ్బందులను గమనించి, వాటిని నివారించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కిష్టప్ప మొదలి, అర్జున్ బాబు, రోశయ్య, కృష్ణయ్య, అన్నదొరై, రవి కుమార్, లోకేష్, సురేష్, శ్రీనివాసులు, సోమశేఖర్, ఎర్రబా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొని దాత యొక్క ఉదారతను అభినందించారు. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ విద్యుత్ నిల్వ పరికరం వృద్ధులకు ఎంతో ఉపయుక్తమని, దీని ద్వారా నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. మానవత్వంతో సహాయం చేసిన దాతలకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎర్ర మఠం గ్రామ రైతులను ఆదుకోండి

**ఉత్తేజిత ఆత్మకూరు**

సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో ఉమారాణి కొత్తపల్లి: నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ఎర్రమాటం గ్రామం రైతులు గురువారం ఉదయం స్థానిక ఎమ్మార్వో ఉమా రాణి గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో గారు నేషనల్ హైవే ఇంజనీర్లతో మాట్లాడి వీళ్ళ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరింది రైతులు ఎమ్మార్వో గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 1980వ సంవత్సరంలో శ్రీశైలం ప్రాజెక్టు తయారు కోసం ప్రభుత్వం కోసం తమ ఊరు వదిలి పెట్టడం జరిగింది కొత్త ఊరు కట్టుకొని జీవనం సాగిస్తున్నాము నేడు హైదరాబాద్ నుండి చెన్నైకి నేషనల్ హైవే అంటూ రోడ్డు విస్తరణలో భాగంగా మా సారవంతమైన పొలాలు పోతున్నవి ఉండనానుకుని వందకు పైగా బోర్లు ఉన్నది వీటన్నిటిని నేడు కోల్పోతున్నాం కాబట్టి కొత్తగా నిర్మిస్తున్నా రోడ్డుకు ప్రత్యేక తూములు ఏర్పాటు చేయాలని మరియు ఒక సెంటుకు 4000 రూపాయలు ఇవ్వడం బాధాకరమని సారవంతమైన పొలాలు కాబట్టి మా జీవన ఆధారం ఇదే కాబట్టి సెంటుకు 20వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఇచ్చిన తరువాతనే రోడ్డు పనులు మొదలు పెట్టాలని రైతులు మద్దిలేటి చిన్న ఏసేపు శీలం వేదమూర్తి నారాయణ జయన్న విజయ్ కుమార్ చిన్న మద్దిలేటి తదితరులు ఎమ్మార్వోను కోరారు

# భార్యను పెట్రోల్ పోసి చంపిన నిందితులు అరెస్ట్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మార్చి 26:**



నందికొట్కూరు పట్టణంలో భార్యను పెట్రోల్ పోసి చంపిన కేసులో భర్త, మేధర మల్లికార్జున, మరియునీలావతి నిందితులను గురువారం (26.03.2026 వ తేదీ) అరెస్టు వివరాల్లోకి వెళితే నందికొట్కూరు పట్టణంలో ని (19.02.2026 వ తేదీన ) అల్లూరు రోడ్డు లో కురువ పేట కు వెళ్ళు రస్తా లో ఉన్న ముస్లిం శ్మశాన వాటిక కు ఎదురుగా నివాసం ఉంటున్న సరస్వతి కళ్యాణి ని అదనపు కట్నం కోసం తన భర్త మేదర మల్లిఖార్జున మరియు తన అత్త నీలావతి ఇద్దరు కలిసి వేదించి తన పై పెట్రోల్ పోసి నిప్పు అంటించగా ఆమే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ 23.02.2026 వ తేదీ చనిపోగా, అప్పటి నుండి ఈ కేసు లో పరారీలో ఉన్న మేదర మల్లిఖార్జున మరియు అతని తల్లి లీలావతి లను నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షారోన్, ఐపీ ఎ స్ ఆదేశాల మేరకు మరియు ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్ఆర్ నాయక్ ఆధ్వర్యములో నందికొట్కూరు టౌన్ సీఐ వై ప్రవీణ్ కుమార్ రెడ్డి, టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ లు అరెస్టు చేసి ముద్దాయిలను రిమాండ్ కు పంపినట్లు టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ యు రామచంద్ర, పోలీసు కానిస్టేబుల్స్ యు .బాలకృష్ణ, ఎస్ .శివరామ వరప్రసాద్ మరియు మహిళా కానిస్టేబుల్ ఆర్ .దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో పోటీలను ప్రారంభించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర






**తుగ్గలి:ఉదయం న్యూస్:**

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన తుగ్గలి నందు గురువారం రోజున ఖోఖో పోటీలను ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ప్రారంభించారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర 15000, రెండవ బహుమతి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుగ్గలి రంగా 10000, మూడవ బహుమతి మాజీ ఎంపీపీ విజయభాస్కర్ 5000,నాలుగవ బహుమతి చిల్లకాయల శేఖర్ 3000 రూపాయల నగదును అందజేయనున్నారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు తుగ్గలి మనికంట క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఖోఖో పోటీలలో గెలుపొందిన విజేతలకు ఏపీ పిఈటి మరియు ఎస్ఏ పీఈ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చందు నాయక్ ట్రోఫీలను అందజేయనున్నారు. ఖోఖో పోటీలను వీక్షించడానికి వచ్చిన వారి కొరకు తుగ్గలి ఆకుల సూగయ్య కుమారులు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధల మధ్య నాలుటి గ్రామంలో 112వ ఉరుసు ఉత్సవాలు..

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు మార్చి. 26**



మండలం నాలుటి గ్రామంలో హజరత్ పీర్ సయ్యద్ మహమ్మద్ న్యామతుల్లా షా ఖాద్రి వ షర్ఫీ స్వాముల వారి 112వ ఉరుసు మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మత పెద్దలు దర్గాకు సంబంధించిన పావన చిహ్నాలతో ఊరేగింపును ప్రారంభించి, గ్రామ పురవీధుల గుండా బాజాభజంత్రీల నడుమ అంగరంగ వైభవంగా దర్గా వరకు చేరుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా పహిల్వానులు కుస్తీ ప్రదర్శనలు ఇచ్చి సందడి చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించి, దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారందరికీ ప్రసాదంగా అన్నం పంపిణీ చేశారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మిడుతూరు ఎస్సై ఓబులేసు తన సిబ్బందితో పర్యవేక్షణ చేసి భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాబు సాహెబ్, రవీంద్రబాబు. రమణ రెడ్డి పాల్గొన్నారు.

# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బీన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్మూజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

# నియోజకవర్గం సమస్యలపైఎమ్మెల్యే గిత్త భేటీ



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు 26:**

విజయవాడ సచివాలయం లో 5 వ బ్లాక్ లో గురువారం నంద్యాల జిల్లాకు చెందిన సహచర మంత్రులు, ఎమ్మెల్యే లు, ఉన్నత అధికారులతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయసూర్య,పాణ్యం ఎమ్మెల్యే, ఆత్మకూరు ఎమ్మెల్యేలు నియోజకవర్గ సంక్షేమ కార్యక్రమాలు, ప్రధాన సమస్యలు పై మరియురాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమా లపై చర్చించడం జరిగింది.

# బేతంచెర్ల. వేస్ట్ టు వెల్త్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - కమిషనర్

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



వేస్ట్ టు వెల్త్ కార్యక్రమాన్ని జయప్రదం చేయలని బేతంచెర్ల మునిసిపల్ కమిషనర్ హరి ప్రసాద్, అన్నారు. గురువారం మునిసిపల్ కార్యాలయంలోమునిసిపల్ పరిధిలోని 6 సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 28వ తేదీ శనివారం స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలోభాగంగా ర్యాలీ నిర్వహించాలని కావున ప్రతి ఒక్కరు హాజరు కావాలని అన్నారు. ఫ్యామిలీ సర్వేను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యకంలో మధు కుమార్,మనేజర్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

**సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి**

టెహ్రాన్: భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

# వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ వారి యొక్క ఆధ్వర్యంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ సంబరాలు.....

## వేమాపురం సంజీవి రెడ్డి కళావేదిక ప్రారంభోత్సవం ....... లక్ష్మీపతి రెడ్డి

## అంగరంగ వైభవంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు.... సొసైటీ అధ్యక్షులు వి లక్ష్మీపతి రెడ్డి

**రేణిగుంట ఉత్తెజిత మార్చి 26.**



తిరపతి జిల్లా రేణిగుంట మండలం విప్పమాని పట్టేడ గ్రామపంచాయతీ నందు ఉన్నటువంటి వేమాపురం సంజీవరెడ్డి కాలనీ యందు గల ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల వార్షికోత్సవం వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ వారి యొక్క ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినవి. ఈ యొక్క వార్షికోత్సవంలో భాగంగా పాఠశాల నందు ఏర్పాటు చేసినటువంటి వేమాపురం సంజీవరెడ్డి కళావేదిక ను గ్రామ సర్పంచ్ మరియు వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వి లక్ష్మీపతి రెడ్డి ప్రారంభోత్సవం చేసి పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రారంభించడం జరిగినది. యొక్క పాఠశాల వార్షికోత్సవం నందు జరిగినటువంటి కార్యక్రమాలు మరియు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సర్పంచ్ మరియు సొసైటీ అధ్యక్షులు వి లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ మా గ్రామపంచాయతీ నందు 1961 వ సంవత్సరం పాఠశాల ఏర్పడినది అనగా సుమారు 65 సంవత్సరములు జరిగినది అని గతంలో ఎన్నడూ లేని విధంగా మా పాఠశాలను అంచలంచలుగా అభివృద్ధి చేసుకుంటూ అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఈ యొక్క ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేశామని సగర్వంగా సభాముఖంగా తెలియజేసుకుంటున్నానని లక్ష్మీపతి రెడ్డి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల కన్నా అధికముగా వారి యొక్క దినచర్య దగ్గర నుండి వారి యొక్క విద్యా బోధన వారి యొక్క ఆహారపు అలవాట్లు వారు పెద్దలపట్ల నడుచుకోవలసినటువంటి పద్ధతులు అదే విధంగా వారు ఆట పోటీల్లో పాల్గొని వారికి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాలు పాఠశాల యందు ఏర్పాటు చేశానని తెలియజేశారు. తదుపరి ఆదర్శ ప్రాథమిక పాఠశాల యందు చదువుతున్న విద్యార్థులకు ఆట పోటీలతోపాటు విద్య నందు కూడా వారికి కావలసినటువంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేశానని అదే విధంగానే ప్రతి విద్యార్థికి కూడా గతంలో మా యొక్క సొసైటీ ద్వారా రక్త పరీక్ష నమోనాను చేయించి వారి యొక్క బ్లడ్ టెస్ట్ గ్రూపులో నిర్ధారించి వారికి తెలియపరచడం జరిగినది అని తదుపరి ఆ రిపోర్టును కూడా వారికి ఇప్పుడు అందజేస్తున్నామని చెప్పడం జరిగినది. తదుపరి ప్రైవేటు పాఠశాలలో ప్రతి విద్యార్థికి ఏ విధంగా గుర్తింపు కార్డు ఉన్నదో అదే విధంగా ప్రభుత్వ పాఠశాల నందు కూడా వారి యొక్క గుర్తింపు కార్డులనుమా యొక్క వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ వారి యొక్క ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి ఏర్పాటు చేసి వారికి అందిస్తున్నామని ఆట పోటీలలో పాల్గొన్నటువంటి ప్రతి ఒక్క విద్యార్థికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు మరియు పాల్గొన్నటువంటి ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను ఇస్తున్నామని వాటితో పాటు వారికి బహుమతులు కూడా ప్రదానం చేస్తున్నామని సభాముఖంగా సొసైటీ అధ్యక్షులు తెలియపరచడం జరిగినది. తదుపరి లక్ష్మీపతి రెడ్డి చివరగా తెలియజేసినటువంటి విషయాలు భవిష్యత్తులో మా పాఠశాలను హైస్కూల్ స్థాయికి తీసుకెళ్తామని దానికి ప్రభుత్వం సహకరించి మా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. తదుపరి ఈ పాఠశాల ఈ ఇస్తాయి అభివృద్ధికి రావడానికి తమతోపాటు ప్రస్తుతం ఉన్నటువంటి అధ్యాపక బృందం కూడా అభివృద్ధిలో ముఖ్యలని వారు తమ పిల్లలకు ఏ విధంగా విద్యా బోధన సౌకర్యాలు కల్పిస్తాము అదేవిధంగా మా గ్రామ ప్రజలలో నివసిస్తున్నటువంటి విద్యార్థులకు అంత చొరవతో విద్యాబోధనతో పాటు వారికి భావితరాలలో అభివృద్ధి చెందుటకు కావలసినటువంటి తెలివితేటలను మరియు సొసైటీలో మంచిగా బతకవలసినటువంటి సూచనలను ప్రజల పట్ల ప్రవర్తించవలసినటువంటి మెలకువలను అనేకముగా తెలియపరచి ప్రస్తుత పరిస్థితుల్లో మానవ జీవితానికి ఏఏ అవసరమో వాటి ప్రాముఖ్యతను గురించి అన్ని విషయాలను వారికి వివరిస్తూ నేను చేసినటువంటి ఈ అభివృద్ధి కార్యక్రమంలో ప్రతి ఒక్క విషయంలోనూ నాకు తోడుంటూ సహాయానందిస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని తెలియపరిచారు. తదుపరి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యుగంధర్ గారు మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలలో మొదటిసారిగా వార్షికోత్సవం నిర్వహించడం జరుగుచున్నది ఈ యొక్క వార్షికోత్సవానికి పూర్తి సహాయ సహకారాలు అందించినటువంటి వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీపతి రెడ్డి గారికి నేను నా యొక్క అధ్యాపక బృందం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని ఈ కార్యక్రమాలు ఇంత దిగ్విజయంగా చేసినందుకు అతనికి పాఠశాల అధ్యాపక బృందం తరఫున సన్మాన కార్యక్రమం చేయాలని తెలియపరుస్తూ ఘనంగా సన్మానించడం జరిగినది. అదేవిధంగా అధ్యాపక బృందంలో రమణా సార్ గారు కూడా మాట్లాడుతూ మా పాఠశాల అభివృద్ధిలో లక్ష్మీపతి రెడ్డి గారి యొక్క కృషి పట్టుదల మాకు వెన్నుముకలా ఉన్నారని ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడానికి ఆయన లేకుంటే మేము చేయలేము అని తెలియజేస్తూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా కార్యక్రమానికి అతిథిగా విచ్చేసినటువంటి మన రేణిగుంట మండలం రేణిగుంట బాయ్స్ హై స్కూల్ లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులగా పని చేస్తున్నటువంటి ప్రతాప్ రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జిల్లా స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలలో చాలా అరుదుగా జరుగుతాయని అది మన విప్పమాని పట్టెడ గ్రామం నందు జరగడం చాలా అదృష్టమని ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహించినటువంటి లక్ష్మీపతి నా యొక్క శిష్యుడని ఈ కార్యక్రమం చేసినందుకు నాకు చాలా గర్వకారణంగా ఉందని సభాముఖంగా తెలియజేస్తూ లక్ష్మీపతి రెడ్డిని అభినందిస్తూ పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. మరొక అతిథిగా సొసైటీ అధ్యక్షులు ఆహ్వానం మేరకు కళావేదిక పైకి వచ్చేసినటువంటి అచ్చప్ప గారి దిన దయాలు కూడా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రంలో ఎక్కడా జరగకపోయినా మా గ్రామ పంచాయతీ నందు జరిగినందుకు ఆనందంగా ఉందని భవిష్యత్తులో మా గ్రామపంచాయతీ నందు ఈ పాఠశాలను హైస్కూల్ స్థాయికి తీసుకెళ్లడానికి తమ వంతు తాను కూడా కృషి చేస్తానని అదేవిధంగా అభివృద్ధి బాటలో వెళ్ళుటకు నేను కూడా సొసైటీ అధ్యక్షులు లక్ష్మీపతి రెడ్డి గారితో పాటు నేను కూడా ఉండి పాఠశాల అభివృద్ధికి దోహదపడతారని గతంలో కూడా నా వంతు సహాయం నేను చేశాను భవిష్యత్తులో కూడా చేస్తానని సభాముఖంగా ప్రజలకు తెలియజేయడం జరిగినది. యొక్క కార్యక్రమంలో నందు పిల్లలు యొక్క తల్లిదండ్రులు పాల్గొని పాఠశాల నందు చదువుల తల్లి సరస్వతి పూజలు నిర్వహించి పూజ అనంతరం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క పిల్లల ప్రదర్శనలో భాగంగా పద్యాలు భావాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని సొసైటీ అధ్యక్షులు ఇచ్చినటువంటి

బహుమతులను మరియు ప్రశంసా పత్రాలను ఐడి కార్డ్స్ ను స్వీకరించి

కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. అదేవిధంగా సొసైటీ అధ్యక్షులు లక్ష్మీపతి రెడ్డి విచ్చేసినటువంటి అతిథులకు మరియు అధ్యాపకులకు సొసైటీ తరఫున దుస్సాలవతో సన్మానించి మెమొంటోలు అందజేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమం నందు గ్రామ ప్రజలు మరియు పాఠశాల యొక్క విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అధ్యాపక బృందం సొసైటీ అధ్యక్షులు సొసైటీ సభ్యులు యూత్ సభ్యులు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేయడం జరిగినది.

# అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి: ఏపీ రైతు సంఘం

**ఆత్మకూరు ఉత్తెజిత**



కొత్తపల్లి: అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న వీరాపురం గ్రామ రైతు గనుమల పుల్లన్న కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్ రైతు సంఘం నాయకులు వీరన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు గురువారం నాడు వీరాపురం లో ఉన్న పుల్లన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రైతులు ప్రకృతి నిరాదరణకు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నారు . అతివృష్టి అనావృష్టి వల్ల వేసిన పంటలు చేతికి రాక రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు గనుమల పుల్లన్న తనకున్న 5 ఎకరాల సొంత భూమితో పాటు మరో 15 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశాడు ఈ సంవత్సరం ఖరీఫ్ లో మొక్కజొన్న పంట వేసి అధిక వర్షాల వల్ల పంటను కోసుకోలేని పరిస్థితి ఏర్పడి చేతికొచ్చిన పంట చేలోనే మురిగిపోయింది రభి లో వేసిన మినుము పంట సరిగా రాక చేనులోనే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది గత మూడు సంవత్సరాలుగా పుల్లన్న వ్యవసాయంలో తీవ్ర నష్టాలు వచ్చాయి వ్యవసాయానికి చేసిన పాత అప్పులకు తోడు కొత్త అప్పులు చేయాల్సి వచ్చింది అన్నారు 20 లక్షల 90 వేల రూపాయలు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర ఉన్న అప్పులు చేశారని మరో రెండు లక్షల రూపాయల బ్యాంకులలో అప్పులు ఉన్నాయని ఈ అప్పులు ఎలా తీర్చాలి అనే దిక్కుతోచని స్థితిలో పుల్లన్న ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు రైతుల ఆత్మహత్యలను నివారించడంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అరకొరా చేతికి వచ్చిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆత్మహత్యల నుండి కాపాడేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆత్మహత్య చేసుకున్న రైతు పుల్లన్న కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని రైతుల అప్పుల నీటిని మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మల్లయ్య రవి శంకర్ మాణిక్యమ్మ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# రామాయణ పాఠాలు శ్రీరాముని అడుగుజాడల్లో ఆదర్శ నాయకత్వ లక్షణాలు....

**రేణిగుంట ఉత్తజీత మార్చి 26.**



?శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని తిరుపతి జిల్లా బి.ఎం.ఎస్ సెక్రటరీ పూల వెంకటాద్రి యాదవ్ రామాయణం నుండి నేర్చుకోవలసిన నిర్వహణ పాఠాలను వివరించారు. రామాయణం కేవలం ఒక పురాణ గాథ మాత్రమే కాదని, అది ప్రతి మనిషి, కుటుంబం మరియు సంస్థ ఆచరించాల్సిన ధర్మాన్ని బోధించే ఒక మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు.

?ముఖ్యంగా శ్రీరాముడి జీవితం ఒక ఉత్తమ నాయకుడికి ఉండవలసిన లక్షణాలకు నిదర్శనం. నాయకుడు ఎల్లప్పుడూ ధర్మం వైపే నిలబడాలని, కష్టకాలంలో కూడా సత్యాన్ని మరియు న్యాయాన్ని వదలకూడదని రాముడి పాత్ర మనకు నేర్పుతుంది. తన సొంత క్షేమం కంటే ప్రజల నమ్మకాన్ని, సంక్షేమాన్ని ముందు ఉంచడం ద్వారా ఆయన ఆదర్శవంతమైన పాలనను అందించారు. హనుమంతుడిలోని సామర్థ్యాన్ని గుర్తించి సీతమ్మను వెతికే బాధ్యతను అప్పగించడం ద్వారా, ఒక ఉత్తమ అధికారి తన బృందంలోని వారి బలాలను ఎలా గుర్తించాలో రాముడు నిరూపించారు.

?వ్యాపార మరియు సామాజిక సంబంధాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఎంత ముఖ్యమో రామాయణం వివరిస్తుంది. రాముడు సుగ్రీవుడితో స్నేహం చేసి అతనికి రాజ్యం ఇప్పించడం ద్వారా, ప్రతిగా బలమైన వానర సైన్యం సహాయం పొందారు. ఇది ఇరుపక్షాలకు మేలు చేసే నిర్ణయమని వెంకటాద్రి యాదవ్ గారు తెలిపారు. సీతాదేవి జీవితం ద్వారా క్లిష్ట పరిస్థితుల్లో ఓర్పుగా ఉండటం, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ధైర్యంతో సరైన నిర్ణయాలు తీసుకోవడం వంటి పాఠాలను నేర్చుకోవచ్చు

# 84 లక్షల వేతన బకాయిల విడుదల మంత్రి దుర్గేష్ చొరవ

22 నెలల వేతన సమస్యకు ముగింపు సిబ్బందిలో ఆనందం
మానవతా దృక్పథంతో ఉద్యోగుల సమస్య పరిష్కారం
కూటమి ప్రభుత్వ కట్టుబాటు ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం
సిబ్బంది హర్షధ్వానాలు కుటుంబాల ఇబ్బందులకు ముగింపు
ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ బలం ఎస్ఐహెచ్ఎం సిబ్బంది స్పందన

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ - ఉత్తెజిత లి మార్చి 26.**



తిరుపతిలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సిబ్బంది సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో పరిష్కారం లభించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో 22 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 84 లక్షల వేతన బకాయిలను కూటమి ప్రభుత్వం విడుదల చేయడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.గురువారం వెలగపూడి సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో సిబ్బంది ప్రతినిధులు మంత్రి కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత రెండేళ్లుగా జీతాలు అందక తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ విషయాన్ని గత నెలలో మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించారని సిబ్బంది పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేసినందుకు మంత్రి కందుల దుర్గేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బోధనా సిబ్బంది తరఫున లెక్చరర్ కె. శివరామకృష్ణ, లెక్చరర్ మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్. భార్గవి, అలాగే నాన్ టీచింగ్ సిబ్బంది అకౌంట్స్ అసిస్టెంట్ సి. నరేష్, స్టోర్ అసిస్టెంట్ పి. జ్యోత్స్న దేవి తదితరులు పాల్గొన్నారు.తమ కష్టాలను గుర్తించి అండగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్‌కు, కూటమి ప్రభుత్వానికి, ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.వేతన సమస్య పరిష్కారంతో సిబ్బందిలో ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది. కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతున్నాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ బలం అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.సిబ్బంది ప్రతినిధులు మాట్లాడుతూ,గత రెండేళ్లుగా జీతాలు అందక మా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. కానీ మా సమస్యను మంత్రి కందుల దుర్గేష్ మానవతా దృక్పథంతో పరిష్కరించారు. ఆయన చొరవతోనే ఈ రోజు మా జీవితాల్లో వెలుగులు నిండాయి అని భావోద్వేగంగా తెలిపారు.ఈ పరిణామం ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనే స్పష్టమైన సంకేతమని సిబ్బంది అభిప్రాయపడ్డారు. పర్యాటక శాఖలోని ఉన్నతాధికారులు కూడా ఈ సమస్య పరిష్కారానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం స్వస్తి

**ఉత్తెజిత ఆత్మకూరు**



కొత్తపల్లి :శ్రీరామనవమివేడుకలకు సిద్ధం అవుతున్న శ్రీ సీతారామలక్ష్మణ స్వామి దేవాలయం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సరం శ్రీ రామనవమి పండుగ సందర్భంగా నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారికి అభిషేక పూజలు కుంకుమార్చన ఆకు తదితర పూజ కార్యక్రమాలు ఉదయం 11 గంటలకు స్వామివారి ఉత్సవం కళ్యాణ మహోత్సవం గ్రామ పురోహితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ గ్రామ పెద్దల సమక్షంలో కనుల పండుగ జరుగును.అనంతరం మధ్యాహ్నం 01గంట సమయంలో భోజన కార్యక్రమం జరుగును. గ్రామంలో వెలసియున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో 2015 నూతన ఆలయంగా శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కట్టించడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలకు కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం అలాగే ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు ఆలయ యూత్ సభ్యులు అంగరంగ వైభవంగా శ్రీ రామనవమి పండుగ రోజున ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు జరుపబడును. అనంతరం 12:00గంటలకు సమయానికి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులకు గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పురోహితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ ఆలయ అర్చకులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మంగళవాయిద్యాల నడుమ కన్నుల కన్నుల పండుగ జరుగుతుంది. అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణస్వామి ఆలయంలో ఉన్న ఉత్సవమూర్తులు విగ్రహాలు, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఉన్న ఉత్సవమూర్తులు విగ్రహాలు సాయంత్రం 5 గంటల సమయానికి శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్లు కూర్చోబెట్టి గ్రామ నలుమూలల మంగళ వాయిద్యాలు నడుమ గ్రామ పెద్దల సమక్షంలో ఆలయం యూత్ సభ్యులు గ్రామం పెద్దలు గ్రామ పెద్దలు అందరూ కలిసి స్వామి వారి ఊరేగింపును జయప్రదం చేయండి.

# చేతికొచ్చిన రబీ పంటకు చుక్కెదురు

## సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు

**నందికొట్కూరు ఉత్తెజిత లి మార్చి 26:**



కళ్ళముందే ఎండిపోతున్న రవి పంటకు చుక్కెదురు రైతు పంట సాగుకు నీవు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయిస్తే సహించేదిలేదు వెంటనే కె.సి. కెనాల్ నీరు విడుదల చేయాలి: సి.పి.ఐ. (ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

జూపాడుబంగ్లా మండలం పరిధిలో నెలకొన్న తీవ్ర సాగునీటి ఎద్దడి నెలకొందని


ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు మొక్కజొన్న, పత్తి, మిరప, ఉల్లి పంటలు దెబ్బతిని, గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని పార్టీ పేర్కొంది.

నంద్యాల జిల్లాలో జూపాడుబంగ్లా, వెలుగోడు, గడివేముల మండలాల్లోని తూడిచెర్ల, రేగడగూడూరు, వేల్పనూరు, పెసరవాయి తదితర గ్రామాల రైతులకు కె.సి. కెనాల్ ప్రధాన సాగునీటి ఆధారంగా ఉన్నదని తెలిపింది. అయితే ఎర్రగూడూరు తూమును మూసివేయడం వల్ల నీరు దిగువ ప్రాంతాలకు పారిపోతోందని, పైభాగంలో ఉన్న వేల ఎకరాల పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని నాయకులు ఆరోపించారు.రైతులు అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుని మొక్కజొన్న, మినుము, వరి, కంది వంటి పంటలను సాగు చేసినప్పటికీ, ప్రస్తుతం నీటి కొరత కారణంగా పంటలు పూర్తిగా నాశనం అవుతున్నందున ప్రజాప్రతినిధులు సంబంధిత స్పందించకపోవడం బాధాకరమని, రైతుల కష్టాలను పట్టించుకోకపోవడం సమంజసం కాదని హితవు పలికారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి ఎర్రగూడూరు తూమును తెరవాలని, కె.సి. కెనాల్

ద్వారా కనీసం ఏప్రిల్ 15వ తేదీ వరకు నిరంతరాయంగా సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేసి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు, రహదారి దిగ్బంధనాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో. సత్యమయ్య రైతులు .రవి గౌడ్. బన్నూరు శ్రీనివాసులు. బాల మద్దిలేటి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# తిరుపతిలో సిటీ యూనియన్ బ్యాంక్ 936వ శాఖను ప్రారంభించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

**తిరుపతి ఉత్తజిత మార్చి 26.**



తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడ ప్రధాన రహదారిలో సిటీ యూనియన్ బ్యాంక్ తన 936వ నూతన శాఖను గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి నూతన శాఖను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో వేగంగా విస్తరిస్తున్న బైరాగిపట్టెడ వంటి ప్రాంతాల్లో అత్యాధునిక బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. శాఖలో ఏర్పాటు చేసిన 'సెల్ఫ్ సర్వీస్ బ్యాంకింగ్' సదుపాయం స్థానిక ప్రజలకు, వ్యాపారులకు ఎంతో సమయాన్ని ఆదా చేస్తుందని, మెరుగైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ డాక్టర్ ఎన్. కామకోడి, రీజినల్ డెవలప్‌మెంట్ మేనేజర్,విజయవాడ రీజియన్-2 పి. సాంబమూర్తి, బ్రాంచ్ మేనేజర్ పి. రాజేష్ కుమార్, బ్యాంక్ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# డిమాండ్ల యుద్ధం

**శాంతి చర్చలపై అమెరికా, ఇరాన్ చెరోదారి యుద్ధం నిలిపివేతకు 15 పాయింట్ల ప్రణాళికను రూపొందించిన అమెరికా పాక్ మధ్యవర్తిత్వంలో చేరవేత అది తమకు అంగీకారయోగ్యం కాదన్న ఇరాన్ బాబ్ ఎల్-మండబ్ జలసంధిపైనా దాడులు చేస్తామని హెచ్చరిక పశ్చిమాసియా వ్యాప్తంగా కొనసాగిన దాడులు**




దుబాయ్: పశ్చిమాసియాలో పరిస్థితులు నానాటికీ మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇరాన్‌తో చర్చలకు ముందుకొచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. యుద్ధాన్ని నిలిపివేసేందుకు 15 పాయింట్ల ప్రణాళికను తాజాగా ఆ దేశం ముందుంచారు. అణ్వస్త్ర తయారీ ప్రణాళికలను టెహ్రాన్ ఉపసంహరించుకోవడం, అంతర్జాతీయ ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని ఎప్పుడూ తెరిచి ఉంచడం వంటి కీలకాంశాలు అందులో ఉన్నాయి. అయితే ఆ ప్రణాళికను ఇరాన్ తిరస్కరించింది. తమపై ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయడం, గల్ఫ్‌లో అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ మూసివేయడం వంటి తమ డిమాండ్లను అంగీకరిస్తేనే యుద్ధం ఆపుతామని బదులివ్వడం ద్వారా అగ్రరాజ్యానికి గట్టి షాకిచ్చింది. 15 పాయింట్ల ప్రణాళికను ఇరాన్ తిరస్కరించినప్పటికీ.. చర్చలకు దారులు పూర్తిగా ఏమీ మూసుకుపోలేదని అమెరికా పేర్కొంది. మరోవైపు- ఇరాన్‌పై వైమానిక దాడులను ఇజ్రాయెల్.. గల్ఫ్‌లో పొరుగు దేశాలపై దాడులను ఇరాన్ బుధవారమూ కొనసాగించాయి.

**క్షిపణి, అణ్వాయుధ కార్యక్రమాలే లక్ష్యంగా..**

యుద్ధం నిలిపివేతకు రూపొందించిన 15 పాయింట్ల కాల్పుల విరమణ ప్రణాళికను.. మధ్యవర్తిత్వం జరుపుతామంటూ ముందుకొచ్చిన పాకిస్థాన్ ద్వారా ఇరాన్‌కు ట్రంప్ చేరవేశారు. ఆ ప్రణాళికలోని పూర్తి వివరాలు బహిర్గతం కాలేదు. అయితే ప్రధానంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలు, అణ్వాయుధ తయారీ ప్రణాళికలను అడ్డుకోవడమే లక్ష్యంగా దాన్ని తయారుచేసినట్లు తెలుస్తోంది.

**ట్రంప్ ప్రణాళికలో కీలకాంశాలివీ..**

అణ్వస్త్రాల తయారీలో తనకున్న సామర్థ్యాలను ఇరాన్ పరిత్యజించాలి. యురేనియం శుద్ధి ప్రక్రియను ఆపేయాలి. భవిష్యత్తులో అణ్వాయుధాలను తయారుచేయబోమని టెహ్రాన్ హామీ ఇవ్వాలి. ఇప్పటికే 60% శుద్ధిచేసిన సుమారు 450 కిలోల యురేనియాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ)కు అప్పగించాలి.

నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోల్లోని ప్రధాన అణుకేంద్రాలను తొలగించాలి. ఆ ప్రాంతాల్లో తనిఖీల కోసం ఐఏఈఏకు పూర్తిస్థాయి ప్రవేశం కల్పించాలి.

హర్మూజ్ జలసంధిని ఎప్పుడూ తెరిచే ఉంచాలి.

టెహ్రాన్ తన అనుబంధ సాయుధ ముఠాలైన హెజ్‌బొల్లా, హమాస్, ఇరాకీ మిలిషియాలకు నిధులు, ఆయుధాల సరఫరాను నిలిపివేయాలి.

ఇరాన్ తన అమ్ములపొదిలో ఉండే బాలిస్టిక్ క్షిపణుల సంఖ్య, వాటి పరిధిపై పరిమితులు విధించుకోవాలి.

భవిష్యత్తులో క్షిపణులను స్వీయరక్షణ కోసం మాత్రమే ఉపయోగించుకోవాలి.

ఒప్పందంపై చర్చించేందుకు వీలుగా నెల రోజులపాటు కాల్పుల విరమణ పాటించాలి.

పై ప్రతిపాదనలకు అంగీకరిస్తే.. ఇరాన్‌పై అంతర్జాతీయ ఆంక్షలను అమెరికా పూర్తిగా ఎత్తివేస్తుంది. విద్యుదుత్పత్తి వంటి పౌర అణు కార్యక్రమాల్లో టెహ్రాన్‌కు అండగా నిలుస్తుంది. బుషెహర్ ప్లాంట్‌లోనూ విద్యుదుత్పత్తికి సహాయం చేస్తుంది.

**కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై డ్రోన్ దాడి జరగడంతో వెలువడుతున్న పొగ**

**ఇరాన్ ససేమిరా**

ట్రంప్ ప్రణాళిక తమకు అందినట్లు ధ్రువీకరించిన ఇరాన్.. దాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధం ముగించాలని తాము కోరే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంపై పరిమితి విధించడం వంటి కొన్ని ప్రతిపాదనలు తమకు ఎప్పటికీ అంగీకారయోగ్యం కావని టెహ్రాన్ చెబుతున్నట్లు తెలుస్తోంది.

**టెహ్రాన్ డిమాండ్లు ఇవీ..**

గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ మూసివేయాలి. ప్రస్తుత యుద్ధంలో జరిగిన నష్టానికి ఆర్థిక పరిహారం చెల్లించాలి. హెజ్‌బొల్లాపై దాడులను ఇజ్రాయెల్ నిలిపివేయాలి.

హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకల నుంచి రుసుములు వసూలు చేసుకునేందుకు అనుమతించాలి.

హర్మూజ్ టెహ్రాన్ నియంత్రణలో ఉండేలా ఒక కొత్త విధానాన్ని తీసుకురావాలి. మళ్లీ దాడులకు దిగబోమని స్పష్టమైన హామీలు ఇవ్వాలి.

ఇరాన్‌పై ఉన్న అన్ని ఆంక్షలను ఎత్తివేయాలి.

సంప్రదింపులు కొనసాగుతున్నాయి: ట్రంప్

అంతకుముందు- యుద్ధం నిలిపివేతపై ఇరాన్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం శ్వేతసౌధంలో మాట్లాడుతూ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు జేర్డ్ కుష్నర్ చర్చల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇరాన్ తరఫున ఎవరు చర్చల్లో పాల్గొంటున్నారో మాత్రం తెలియజేయలేదు. అణ్వాయుధాలను ఎప్పటికీ తయారుచేయకుండా ఉండేందుకు ఇరాన్ అంగీకరించినట్లు కూడా ట్రంప్ పేర్కొనడం గమనార్హం. హర్మూజ్ జలసంధికి సంబంధించి ఇరాన్ నుంచి తమకు చాలా పెద్ద బహుమతి అందిందంటూ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇరాన్ మాకు ఒక బహుమతి ఇచ్చింది. అది చాలా పెద్దది. దాని విలువ అమూల్యం" అని ఆయన పేర్కొన్నారు. బహుమతి అణు సంబంధమైనది కాదని.. చమురు, గ్యాస్‌తో ముడిపడినదని వ్యాఖ్యానించారు. సంబంధిత పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ బుధవారం సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాక్ చేస్తున్న దౌత్య ప్రయత్నాల గురించి ఆయనకు వివరించారు.

అమెరికా, ఇరాన్ అధికారులు పాక్ వేదికగా శుక్రవారం ముఖాముఖి చర్చల్లో పాల్గొనేలా చూడాలని మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నారు. పాకిస్థాన్ సైన్యాధిపతి ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ అమెరికా-ఇరాన్ మధ్య చర్చల్లో కీలకంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

**ఇరాన్ క్షిపణి దాడితో ఇజ్రాయెల్‌లోని నే బ్రాక్‌లో ధ్వంసమైన ఓ ఇల్లు**

**మరో 1,000 మంది సైనికులు**

పశ్చిమాసియాకు మరింతమంది పారాట్రూపర్లు, మెరైన్లను తరలించేందుకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్‌కు చెందిన వెయ్యిమంది అమెరికా సైనికులను మూడు రోజుల్లో పశ్చిమాసియాకు పంపనున్నారు. మరో 5 వేలమంది మెరైన్లను తరలించేందుకు కూడా వాషింగ్టన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో అగ్రరాజ్య సైనికులు ఇప్పటికే 50 వేలమంది వరకూ ఉన్నారు.

**'ట్రంప్ తనతో తానే చర్చించుకుంటున్నారు'**

తమతో చర్చలు జరుగుతున్నాయంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. బహుశా అమెరికా అధ్యక్షుడు తనతో తానే చర్చించుకుంటుండొచ్చంటూ ఎద్దేవా చేసింది. "పశ్చిమాసియా యుద్ధంలో చివరకు అమెరికన్లు, అమెరికన్లతోనే చర్చించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతర్జాతీయ సూపర్‌పవర్‌గా అమెరికా తనను తాను చెప్పుకొంటుంది. అదే నిజమైతే ఈ సంక్లిష్ట పరిస్థితి నుంచి ఆ దేశం బయటపడి ఉండేది. ఓటమికి ఒప్పందం అనే ముసుగు వేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోంది. ట్రంప్ హామీల యుగం ఇక ముగిసింది. అమెరికా అంతర్గత ఘర్షణలు, వైరుధ్యాలు తారస్థాయికి చేరాయి. పశ్చిమాసియా సుస్థిరత కేవలం ఇరాన్ సాయుధ దళాలతోనే సాధ్యమవుతుందని అమెరికా గ్రహించేదాకా ఈ సైనిక ఘర్షణ కొనసాగుతుంది" అని ఇరాన్ సైనిక ప్రధాన కార్యాలయం 'ఖతమ్ అల్-అంబియా' అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ ఇబ్రహీం జొల్ఫాగరీ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ పెట్టే షరతులను ఇరాన్ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ తమపై దాడులు కొనసాగిస్తే.. వ్యూహాత్మకంగా కీలకమైన బాబ్ ఎల్-మండబ్ జలసంధిపైనా దాడులు చేస్తామని ఇరాన్ తాజాగా హెచ్చరించడం కలకలం రేపుతోంది. ఇరాన్ మద్దతున్న హూతీలు గతంలో ఈ జలసంధి వద్ద దాడులు చేశాయి

**ఆగని దాడులు**

ఇరాన్‌పై దాడులను ఇజ్రాయెల్ బుధవారం కొనసాగించింది. రాజధాని టెహ్రాన్‌లో ప్రభుత్వ భవనాలను లక్ష్యంగా చేసుకొని బాంబుల వర్షం కురిపించింది. వాయవ్య ఇరాన్ నగరమైన ఖాజ్విన్‌లోనూ వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి.

గల్ఫ్‌లో పొరుగుదేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. తమ ఈస్టర్న్ ప్రావిన్సుపైకి దూసుకొచ్చిన 8 డ్రోన్లను ధ్వంసం చేసినట్లు సౌదీ అరేబియా వెల్లడించింది.

ఇరాక్ అంబర్‌ప్రావిన్సులోని హబ్బనియెహ్ ప్రాంతంలో సైనిక ఆసుపత్రిపై జరిగిన వైమానిక దాడిలో ఏడుగురు సైనికులు మృతిచెందారు. 13 మంది గాయపడ్డారు.

కువైట్ పలు డ్రోన్లను కూల్చివేసింది. అయితే ఒక డ్రోన్.. కువైట్ విమానాశ్రయం వద్ద ఓ చమురు ట్యాంకును ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి.

బహ్రెయిన్‌లోనూ క్షిపణి దాడులను అప్రమత్తం చేసే సైరన్ల మోత వినిపించింది.

అమెరికా విమానవాహక యుద్ధనౌక యూఎస్‌ఎస్ అబ్రహం లింకన్‌ను లక్ష్యంగా చేసుకొని తాము క్రూజ్ క్షిపణిని ప్రయోగించినట్లు కనిపిస్తున్న ఓ వీడియోను ఇరాన్ విడుదల చేసింది.

# మీరేమైనా రాజులా...ఎందుకీ నిర్లక్ష్యం

**గురుగ్రామ్ పోలీసుల తీరుపై మండిపడ్డ సుప్రీం**

**చిన్నారిపై అత్యాచరం జరిగితే ఇంత నిర్లక్ష్యమా**

**క్రాస్ ఎగ్జామిన్ పేరుతో వేధింపులు చేస్తారా**

**కనీసం కేసు కూడా పెట్టకుండా ఏం చేస్తున్నారు**

**చిన్నారిని పిలిచి పదేపదే ప్రశ్నించడం ఎంత దారుణం**

**మీరే ఎందు వారి ఇంటికి వెళ్లలేక పోయారు**

**వెంటనే పోలీసులపై చర్యలకు సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ: నాలుగేళ్ల బాలికపై జరిగిన అత్యాచారం కేసులో గురుగ్రామ్ పోలీసులు స్పందించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుపట్టింది. ఆ చిన్నారితో పాటు వారి తల్లిదండ్రులతో అధికారులు ప్రవర్తించిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మండిపడింది. బాలికను క్రాస్-ఎగ్జామినేషన్ చేసిన అధికారులను మందలిస్తూ.. ఈ చర్యలు ఆ బాలికను మరింత మానసిక వేదనకు గురిచేయడం సహా అగౌరవపరిచాయని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. తమ కూతురిపై అత్యాచారం జరిగిందని గురుగ్రామ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా.. వారు చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ తల్లిదండ్రులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. నిందితుడి సమక్షంలో మేజిస్ట్రేట్.. ఆ బాలికను ఎలా ప్రశ్నించారనే దానిపై పోలీసులు, జిల్లా న్యాయవ్యవస్థ వివరణ ఇవ్వాలని కోరింది. 'పోలీసులు బాధితురాలి ఇంటికి ఎందుకు వెళ్లలేరు? వాళ్లేమైనా రాజులా?' అని ఈ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. ఈ కేసులో హరియాణా తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. చిన్నారులపై లైంగిక నేరాల నుంచి రక్షణ(పోక్సో) చట్టంలోని సెక్షన్ 6(నేరం రుజువైతే 20ఏళ్ల జైలుశిక్ష) నుంచి నేరాన్ని సెక్షన్ 10(పదేళ్ల జైలుశిక్ష)కి ఎందుకు కుదించారని ధర్మాసనం నిలదీసింది. బాలల సంక్షేమ కమిటీ నివేదిక ఆధారంగా అభియోగాలను మార్చినట్టు భాటి సమాధానమివ్వగా.. బాలిక వాంగ్మూలం కంటే ఆ నివేదికకు ఎందుకు ప్రాధాన్యమిచ్చారని ప్రశ్నిస్తూ.. అసమర్థమైన విషయాన్ని సమర్థించవద్దని ఆగ్రహం వ్యక్తం చేసింది. డీసీపీ, ఏసీపీ హోదా కలిగిన పోలీస్ అధికారులు ఈ విచారణలో భాగమయ్యారు. ఆ చిన్నారిపై జరిగిన నేరం గురించి వారి అవగాహన ఇదే అయితే, మరి చట్టబద్ధమైన పాలన సంగతేంటి? అత్యాచారం అంటే లైంగిక చొరబాటు మాత్రమే కాదు. ఈ విషయంలో పోలీసులకు స్పష్టమైన అవగాహన లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. నేర తీవ్రతను తగ్గించేందుకే అత్యున్నత పోలీస్ అధికారులను రంగంలోకి దించారు' అని జస్టిస్ బాగ్చి అన్నారు. పోలీసులు కనీసం చట్టాన్ని చదవలేదు. నాలుగేళ్ల చిన్నారి నిర్దోషిత్వాన్ని నమ్మలేదు. వారికి సిగ్గుండాలి. రాష్ట్రానికి చట్టంపై ఏమాత్రం గౌరవం ఉన్నా, వారిని తక్షణమే బదిలీ చేయాలి. సీసీటీవీ కెమెరాలు లేవని చెబుతున్నారు. 15 రోజులుగా ఏమీ చేయకుండా.. మేమీ కేసును పరిగణనలోకి తీసుకున్నాకే అరెస్టులు మొదలెట్టారు. మీరెందుకంత తీరిక లేకుండా ఉన్నారో మేమే చెప్పాలా? ఈ కేసు సున్నితత్వం లేమికి పరాకాష్టగా నిలుస్తోంది. సీడబ్ల్యూసీ సభ్యులు ఎవరు? వారిని ఎవరు నియమిస్తారు? వారి అర్హతలేమిటి?' అని సీజేఐ సూర్యకాంత్ ప్రశ్నలవర్షం కురిపించారు. ఈ కేసు నమోదులో భాగంగా అఫిడవిట్‌లో పలుమార్లు ఆ చిన్నారి పేరు ప్రస్తావించడంపైనా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గురుగ్రామ్ పోలీసులు నిర్లక్ష్యపూరితమైన, బాధ్యతారహితమైన, పూర్తిగా చట్టవిరుద్ధమైన దర్యాప్తు విధానాన్ని కొనసాగించారని.. ఈ తీరుతో ఆ చిన్నారి మరింత మానసిక క్షోభకు గురై ఉంటుందని అభిప్రాయపడింది.

# రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

**అపోహలు, వదంతులు నమ్మవద్ద**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ**


హైదరాబాద్: హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. రెగ్యులర్ గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదాదారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్

మాట్లాడుతూ,

రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

**27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన**



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామ నవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ట్రంప్ మరో కీలక నిర్ణయం

**ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మోహరింపు**

**అందబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు**

వాషింగ్టన్: ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి. ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెఢీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టా÷-గ్గ÷ట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది.

ఎయిర్‌బార్న్ డివిజన్‌లో మొత్తం మూడు కంబాట్ బృందాలు ఉంటాయి. ఒక్కొక్క బృందంలో సుమారు 4 వేల మంది సైనికులు ఉంటారు. ఏవియేషన్ బ్రిగేడ్‌లో అటాక్, ట్రాన్స్‌పోర్ట్, కార్గో హెలికాప్టర్లు ఉంటాయి.

# బస్సులు లేక ప్రజల ఇబ్బందులు

**అధికారులకు విన్నివించినా స్పందన లేదు**

**విఆఖలో ధర్నాకు దిగిన విద్యార్థి సంఘం**

విశాఖపట్టణం: విశాఖపట్నం జిల్లాలో విద్యార్థులు, ప్రయాణికులు బస్సుల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమస్యపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ స్థాయిలో బుధవారం ఆందోళన చేపట్టారు. గత మూడు నెలలుగా విద్యార్థుల నుండి పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేపట్టి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, రవాణా శాఖ మంత్రికి పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు రీజనల్ మేనేజర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాంధీ విగ్రహం నుండి ప్రారంభమై ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. వెంకటరమణ మాట్లాడుతూ ?. జిల్లాలో ఆర్టీసీ బస్సుల కొరత తీవ్రమైందని, దీని వల్ల విద్యార్థులు గంటల తరబడి బస్ స్టాప్‌లలో వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. బస్సులు తగిన సంఖ్యలో లేకపోవడంతో విద్యార్థులు తరగతులకు సమయానికి చేరుకోలేక క్లాసులు మిస్ అవుతున్నారని, అలాగే ఇంటికి తిరిగి వెళ్లడంలో కూడా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అలాగే విశాఖ ప్రజలు బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతుండగా సుమారు 30 ప్రభుత్వ బస్సులను గీతం ప్రైవేట్ యూనివర్సిటీకి కాంట్రాక్ట్ ఇవ్వడం అన్యాయమని పేర్కొంటూ ఆ కాంట్రాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు అజరు మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను అమలు చేయడంలో చూపుతున్న శ్రద్ధను

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో చూపడం లేదని విమర్శించారు. విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి, ప్రత్యేక బస్సులు నడపాలి, నగరానికి తగిన విధంగా బస్సుల సంఖ్యను పెంచాలని, గీతం యూనివర్సిటీకి ఇచ్చిన

కాంట్రాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జోన్ వారీగా బస్సులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ధర్నా స్థలానికి వచ్చిన ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు విద్యార్థుల డిమాండ్లపై స్పందిస్తూ జూలై 1వ తేదీ నుంచి విశాఖ జిల్లాకు అదనంగా 100 బస్సులు ఏర్పాటు చేస్తామని, గీతం యూనివర్సిటీ కాంట్రాక్ట్‌పై ఉన్నతాధికారులతో చర్చించి రద్దు చేసే చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో విద్యార్థులు తమ ధర్నాను విరమించారు.

# డీలిమిటేషన్‌తో నరగంలో సీట్లు పెరుగుతాయి

హైదరాబాద్: డీలిమిటేషన్ జరిగితే గ్రేటర్ హైదరాబాద్‌లో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే అవకాశముందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఇది తమకు లాభిస్తుందని అన్నారు. నగరంలో బిఆర్ఎస్ బలంగా ఉండడం వల్ల రానున్న ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా పలు రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. టీడీపీ పార్టీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం అదే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం రాజకీయాల్లో సాధారణమైందని సుధీర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. అలాగే, సర్ నిర్వహించడం మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఇన్వెస్టర్లను నిండా ముంచిన రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి వారం భారీ నష్టాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. భారీ కరెక్షన్‌కు గురయ్యాయి. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్ ధరలు భారీగా పెరగడం అనుమానాలకు తావిస్తుందని సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా చెప్పడం సహా ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు. దీంతో స్టాక్ మార్కెట్లు గత వారం కరెక్షన్‌కు గురైన సంగతి తెలిసిందే.

**రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు.**

మరోవైపు అంతకుముందు స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్ఠాలకు చేరిన క్రమంలోనే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) పాల్పడ్డారు. దీంతో పలు హెవీవెయిట్ షేర్లు కిందటి వారం భారీగా పతనమయ్యాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఇన్వెస్టర్లకు భారీ నష్టం వాటిల్లింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌లోని టాప్ 10 కంపెనీల్లో 5 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 2.23 లక్షల కోట్లు పతనమైంది. వీటిల్లో ఎక్కువగా భారత అపర కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువగా నష్టపోయింది. ఆ తర్వాత ప్రభుత్వ సంస్థలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయి. కిందటి వారం బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1.99 శాతం లేదా 1475.96 పాయింట్లు పడిపోయింది. టాప్-10 కంపెనీల్లో నష్టపోయిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎల్ఐసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా హిందుస్థాన్ యూనీలివర్ ఉన్నాయి. ఇదే సమయంలో మార్కెట్లు పతనమైనా.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే అత్యధికంగా వారం వ్యవధిలో రూ. 81,763.35 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. అంటే ఇన్వెస్టర్లు దీంట్లో పెట్టుబడులు పెట్టి ఇంత మొత్తం నష్టపోయారన్నమాట. ప్రస్తుతం ఎంక్యాప్ రూ. 19.19 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. 63 వేల కోట్లు తగ్గి.. రూ. 5.84 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 50 వేల కోట్లు పతనమై ప్రస్తుతం రూ. 6.53 లక్షల కోట్లకు చేరింది. హిందుస్థాన్ యూనీలివర్ రూ. 21 వేల కోట్లు పడిపోయి రూ. 5.46 లక్షల కోట్లకు వచ్చింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 6 వేల కోట్లు తగ్గి రూ. 7.57 కోట్లకు చేరింది. వీటికి భిన్నంగా టీసీఎస్ మార్కెట్ విలువ రూ. 38 వేల కోట్లు పెరిగి రూ. 15.25 లక్షల కోట్లకు ఎంక్యాప్ చేరింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 11 వేల కోట్లు ఎగబాకి రూ. 6.89 లక్షల కోట్లకు చేరింది. ఐటీసీ మార్కెట్ విలువ రూ. 7 వేల కోట్లు పెరిగి రూ. 5.23 లక్షల కోట్లకు చేరింది. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ. 4 వేల కోట్లు ఎగబాకి రూ. 11.03 లక్షల కోట్లకు చేరింది.

# కాసులు కురిపించిన స్టాక్ ఇదే.. 10 వేలకు రూ. 6 లక్షల లాభం..



స్టాక్ మార్కెట్లలో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెడితే మంచి లాభాలు అందుకోవచ్చు. ఇక మల్టీబ్యాగర్ స్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తాయి. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 10 వేల పెట్టుబడిని రూ. 6 లక్షలుగా మలిచింది. మీరు పెట్టుబడులు చేస్తున్నారా? దీని కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటున్నారా? దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఊహించని రీతిలో పెంచిన ఎన్నో స్టాక్స్ ఉన్నాయి. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తేనే లాంగ్ టర్మ్‌లో మంచి లాభాలు అందుకోవచ్చు. ఆర్థిక నిపుణుల దగ్గర నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెడితేనే రిస్క్ లేకుండా రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ ఇటీవల కొంతకాలంగా పనితీరు బాగాలేకపోయినా లాంగ్ టర్మ్‌లో మాత్రం అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన షేర్లు ఎన్నో మనం గమనించొచ్చు. అలాంటి ఒక 500 స్టాక్ గురించి చూద్దాం. దీంట్లో చిన్న మొత్తంలో పెట్టుబడి లక్షలుగా మారింది. అదే గ్లాస్‌కోట్ లిమిటెడ్. వివిధ పరిశ్రమల కోసం ఈ కంపెనీ గ్లాస్ లైన్డ్ ఎక్విప్‌మెంట్ సహా ఫిల్టర్లు, డ్రైయర్లు వంటి వాటి తయారీలో నిమగ్నమై ఉంది. గత పదేళ్లలో ఈ స్టాక్ ఏకంగా 6 వేల శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో రూ. లక్ష పెట్టుబడిని ఈ షేరు రూ. 60 లక్షలు చేసింది. అదే రూ. 10 వేల పెట్టుబడితో కూడా రూ. 6 లక్షల రిటర్న్స్ రావడం విశేషం అని చెప్పొచ్చు. ఈ షేరు కొంతకాలంగా మాత్రం నెగెటివ్‌లో ట్రేడవుతోంది. మార్కెట్లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 441.45 వద్ద ఉండగా.. నెల వ్యవధిలో 14 శాతం తగ్గింది. 6 నెలల్లో 25 శాతం పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూసినట్లయితే 17 శాతానికిపైగా దిగొచ్చింది. ఏడాది కాలంలో కూడా 15 శాతం పతనమైంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 3.01 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ఠ ధర రూ. 698.40 కాగా.. కనిష్ఠ ధర రూ. 436.80 వద్ద ఉంది. ఆగ్రోకెమికల్స్, స్పెషాలిటీ కెమికల్స్, డైస్, పిగ్మెంట్స్, ఏపీఐ, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ వంటి రంగాల్లో ఈ కంపెనీ కస్టమర్లు ఉన్నారు. ఇక షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం ఎక్స్ఛేంజీల్లో ఉన్న సమాచారం మేరకు ప్రమోటర్ల దగ్గరే అత్యధికంగా 67 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద మిగతా 33 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 3.9 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 4 శాతంగా ఉంది. ఇక 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ. 239 కోట్లుగా నమోదైంది. ఇక నికర లాభం 12 శాతం ఎగబాకి రూ. 28.7 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌ను బ్రోకరేజీ సంస్థలు పెంచుతున్నాయి.

# స్పెషల్ స్కీమ్ తెచ్చిన బ్యాంక్.. వారికి అత్యధికంగా 9 శాతం వడ్డీ..



**అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి.**

కొంతకాలంగా చాలా బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తుంటే.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా ఎక్కువ వడ్డీనే ఆఫర్ చేస్తుండటం గమనించొచ్చు. ఇప్పుడు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ తీసుకురాగా.. దీనిపైనే అధిక వడ్డీ వస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మార్చి నుంచి 2023 మే వరకు దాదాపు సంవత్సర కాలంలోనే రెపో రేట్లను భారీగా పెంచుకుంటూ పోయింది. అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి. ఇంకా స్పెషల్ స్కీమ్స్‌పై అంతకుమించి వడ్డీ పొందొచ్చు. మరోవైపు సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు ఎక్కువ వడ్డీ వస్తుంది. చాలా బ్యాంకుల్లో ఇది వారితో పోలిస్తే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువే ఉంటుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 15 నెలల కాలపరిమితితో ఒక ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందిస్తుండగా.. అదే సీనియర్ సిటిజెన్లకు అయితే మరో 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ చేసి 9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు బ్యాంక్ తాజాగా అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ. 2 కోట్ల లోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. స్వల్పకాలంలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆశించే వారి కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది.

రూ. లక్ష డిపాజిట్ చేస్తే..

ఇక 15 నెలల వ్యవధిపై రూ. లక్ష డిపాజిట్ చేస్తే రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 10,253 వడ్డీ పొందుతారు. మొతం చేతికి 15 నెలల్లో రూ. 1,10,253 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. 9 శాతం వడ్డీ ప్రకారం 15 నెలల్లో రూ. లక్ష డిపాజిట్‌పై రూ.10,853 వడ్డీ అందుతుంది. చేతికి మొత్తం రూ. 1,10,853 వస్తుంది. ప్లాటినా డిపాజిట్‌పై సీనియర్ సిటిజెన్లకు 9.20 శాతం వడ్డీ కింద రూ. 11,093 వడ్డీ వస్తుంది. 15 నెలల్లోనే లక్ష డిపాజిట్‌ను రూ. 1,11,093 చేసింది.

# యువరాణి కేట్ మిడిల్టన్ అదృశ్యం..



బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. కథనాల ప్రకారం.. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో జన్మించిన సారా రోజ్ హాంఢ్బరీతో అఫైర్ పెట్టుకున్నారు. బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు వారి అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించడం లేదు. ఆమె అదృశ్యంపై రోజుకో ప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తి కడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారని, త్వరలోనే విధుల్లో పాల్గొంటారని తెలిపింది. కానీ, ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని.. ఇలా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో అవి మరింత తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో లండన్‌లోని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలా మంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడం లేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన, మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్ ప్రకటన వచ్చే వరకు ఆమె సర్జరీ గురించి వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంత మందికి మాత్రమే తెలుసు. వారు మాత్రం నోరు విప్పడం లేదని, దీంతో అంతా అయోమయంగా ఉందని.. ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్టు న్యూయార్క్ పోస్ట్ కథనం తెలిపింది. కింగ్ ఛార్లెస్, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌ను కలుస్తున్నా రని, ఆమె ఆరోగ్య పరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పినట్టు పేర్కొంది. మరోవైపు, ఆమె త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని అధికారిక వర్గాల ద్వారా తమకు సమాచారం ఉందని 'ది సండే టైమ్స్' వెల్లడించింది. ఆ సమయంలోనే తన ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఆమె పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. రాజకుటుంబం త్వరలో ఆమె ఫొటోను కూడా విడుదల చేయనున్నట్లు తెలు స్తోందని పేర్కొంది. తన విషయంలో వస్తున్న వదంతులు, ఊహాగానాలను పట్టించుకోకుండా ప్రస్తుతం కోలుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పింది. కేట్ లేదా విలియం తన వైద్య రికార్డులను బయటపెట్టాలనుకోవడం లేదని తెలిపింది.

# 58 ఏళ్ల వయసులో బిడ్డకు జన్మనిచ్చిన సిద్ధూ మూసేవాలా తల్లి



కాంగ్రెస్ నాయకుడు, పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా 2022 మే 29న హత్యకు గురయ్యాడు. ముఠాల మధ్య జరిగిన ఆధిపత్య పోరే ఆయన హత్యకు కారణమైనట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. అయితే, అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. పెద్ద ఎత్తున సిద్ధూ మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. అయితే, ఒక్కడే కొడుకు కావడంతో మూసేవాలా తల్లిదండ్రులు.. ఎంతో కలత చెందారు. మళ్లీ తమ కొడుకు పట్టాలని కోరుకున్నారు. దాదాపు రెండేళ్ల కిందట దుండుగులు జరిపిన కాల్పుల్లో పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. స్నేహితులతో కలిసి కారులో వెళుతున్న సిద్ధూపై ప్రత్యర్థులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో సిద్ధూ అక్కడికక్కడే చనిపోయాడు. పంజాబ్‌తో పాటు దేశ విదేశాల్లో అభిమానులను సంపాదించుకున్న గాయకుడి హత్య అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆయన అభిమానులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి.. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిద్ధూ మూసేవాలా అలియాస్ శుభ్ దీప్ సింగ్ మళ్లీ పుట్టాడు. అవును 58ఏళ్ల వయసులో అతడి తల్లి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఒక్కగానొక్క కొడుకు హత్యకు గురవడంతో సిద్ధూ తల్లి 58 ఏళ్ల చరణ్ కౌర్ సాహసం చేశారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చి.. బిడ్డను కన్నారు. ఈ విషయాన్ని సిద్ధూ తండ్రి బాల్కౌర్ సింగ్.. సోషల్ మీడియాలో తెలియజేశారు. ఒడిలో పసికందుతో బాల్కౌర్ సింగ్ పోస్టు చేసిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దేవుడి దయ, సిద్ధూ అభిమానుల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల దీవెనలతో తమకు కొడుకు పుట్టాడని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. సిద్ధూ మూసేవాలా ఫొటో పక్కన ఒడిలో బాబుతో ఉన్న ఈ ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సిద్ధూ అభిమానులు స్పందిస్తూ సంతోషంగా కామెంట్లు పెడుతున్నారు. సిద్ధూ భాయ్ మళ్లీ వచ్చాడంటూ సంబరపడిపోతున్నారు. ఇక, సిద్ధూ మూసేవాలా హత్య వెనుక కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ముఠాల మధ్య ఉన్న శత్రుత్వమే దీనికి కారణమని పేర్కొన్నారు. గన్ కల్చర్, వివాదాస్పద సాహిత్యం, మతపరమైన మనోభావాలను కించపరచడం వంటి విమర్శలను సిద్ధూ ఎదుర్కొన్నాడు, ముఖ్యంగా సిక్కుల్లో గౌరవనీయమైన వ్యక్తి మై భాగో గురించి చేసిన వ్యాఖ్యలతో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొన్నారు.

# క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కి డ్యాన్స్ ఇరగదీసిన టీచర్..

తమ టీచర్ పుట్టిన రోజు కావడంతో పిల్లలు ఆమెను సర్‌ప్రైజ్ చేశారు. వేడుకలను నిర్వహించడంతో ఆమె చాలా సంతోషించింది. ఈ ఆనందంలో ఓ పాటకు పాదం కదిపింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తరగతి గదిలో ఓ టీచర్ ఐటమ్ సాంగ్‌కు డాన్స్ ఇరగదీసింది. టీచర్ డ్యాన్సు చేస్తుంటే.. విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఆమెను ప్రోత్సహిస్తున్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ సినిమా బంటీ ఔర్ బబ్లీలో ఐశ్వర్య రాయ్ డ్యాన్సుచేసిన 'కజ్‌రారే' పాటకు టీచర్ నృత్యం చేస్తుండగా విద్యార్థులు ఆమెను ప్రోత్సహిస్తున్నారు. మధ్యలో ఆమె ఓ విద్యార్థి నుంచి ఎర్రటి దుపట్టాను తీసుకొని మరింత హుషారుగా డాన్స్ చేశారు. క్లాసులో పిల్లలు తమ టీచర్ పుట్టినరోజు జరుపుతున్న సందర్భంగా ఆమె ఈ నృత్యం చేసినట్లు తెలుస్తోంది. క్లాస్‌రూమ్ లోని బ్లాక్‌బోర్డ్‌పై 'హ్యాపీ బర్త్‌డే రష్మీ మేడమ్' అని రాసి ఉన్నట్లుగా వీడియోలో కనిపిస్తుంది. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయడంతో నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ 'సంప్రదాయాలు, విలువలకు ప్రాధాన్యమిచ్చే మన దేశంలో టీచర్ ఇలా క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కు డాన్స్ చేయడం సరికాదు' అని పోస్ట్ పెట్టాడు. మరొకరు మాత్రం ఇతరులు సంతోషంగా ఉంటే కొందరు చూడలేరని, ఆమె ఆనందంలో డ్యాన్స్ చేస్తుంది.. టీచర్ అయినంత మాత్రాన ఆమెకు డ్యాన్స్ చేసే అర్హత లేదా? అమ్మాయిలు చేసే ప్రతీ పనికి తీర్పులు ఇవ్వడమే ఇక్కడి వారి పని' అని మండిపడ్డారు. మరికొందరు స్పందిస్తూ ప్రజలు విశాల భావంతో ఉండాలని అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబర్‌లో ప్రముఖ గజల్ పాట గులాబీ షరారాపై టీచర్ కాజల్ అసుదానీ తన విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ అయింది.

# గుజరాత్ యూనివర్సిటీలో మూక దాడి..

గుజరాత్ విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి విదేశీ విద్యార్థులపై ఓ గుంపు దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలు కాగా.. వీరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. దాడి ఘటనపై గుజరాత్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ కావడంతో యూనివర్సిటీలో మసీదు లేకపోవడం వల్ల వీరంతా ఓ చోట చేరి నమాజ్ చేసుకుంటున్నారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలోని హస్టల్‌లో మూక దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. శనివారం రాత్రి ఆఫ్రికా దేశాలు, అఫ్గనిస్థాన్‌బీ ఉజ్బెకిస్థాన్ చెందిన విద్యార్థులు నమాజ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, వీలైనంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలని సూచించారు. అఫ్గన్ విద్యార్థి ఒకరు మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రాంగణంలో మసీదు లేకపోవడంతో హస్టల్‌లో మేమంతా చేరి నమాజ్ చేసుకుంటున్నామని చెప్పాడు. ఇంతలోనే కర్రలు, కత్తులతో ఓ గుంపు మాపై దాడి చేసి, ధ్వంసం చేసిందని ఆరోపించాడు.

హాస్టల్ వద్ద సెక్యూరిటీ ఆ గుంపును ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపాడు. హాస్టల్‌లో నమాజ్ చేసుకోడానికి ఎవరు అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు చెప్పారు.' గదుల్లో ఉన్నవారిపై దాడిచేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను ధ్వంసం చేశారు' అని మరో విద్యార్థి వాపోయాడు. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు ఆఫ్రికా దేశీయులు, అఫ్గన్, శ్రీలంక, తుర్కిమెనిస్థాన్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఘటన జరిగిన అరగంట తర్వాత పోలీసులు వచ్చారని, వారిని చూసి అల్లరి మూక పారిపోయిందన్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించి, ఆయా దేశాల రాయబార కార్యాలయాలకు సమాచారం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధ్వంసమైన బైక్‌లు, ల్యాప్‌టాప్‌లు, చిందరవందరగా ఉన్న గదులు వీడియోల్లో కనిపిస్తోంది. అంతేకాదు, విదేశీ విద్యార్థులపై కొందరు రాళ్లు రువ్వుతూ, నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. భయపడిపోతున్న విదేశీ విద్యార్థులు.. ఇది ఆమోదయోగ్యం కాదని భయంతో పరుగులు పెడుతుండటం వీడియోల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.

ఈ ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఇది చాలా సిగ్గుచేటు.. ముస్లింలు తమ మతాన్ని శాంతియుతంగా ఆచరించినప్పుడే మీ భక్తి, మతపరమైన నినాదాలు బయటకు వస్తాయి. ముస్లింలను చూడగానే మీకు చెప్పలేనంత కోపం వచ్చినప్పుడు. సామూహిక రాడికలైజేషన్ కాకపోతే ఇది ఏమిటి? ఇది అమిత్ షా.. నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో జరిగింది.. బలమైన సందేశం పంపడానికి వారు జోక్యం చేసుకుంటారా? నాకు ఊపిరి ఆడటం లేదు..ముస్లింల పట్ల వ్యతిరేకత, ద్వేషం భారతదేశం సద్భావనను నాశనం చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు.

# క్యాన్సర్ రాకుండా చేసే ఆహారాలు






క్యాన్సర్.. ఈ పేరు వింటేనే గుండెల్లో ఏదో తెలియని భయంగా ఉంటుంది. ఇది ఎంత ప్రమాదకరమైన వ్యాధో అందరికీ తెలిసిందే. క్యాన్సర్ కారణంగా ప్రతి ఏటా మిలియన్ల మంది మరణిస్తున్నారు. ప్రపంచంలో చోటు చేసుకుంటున్న మరణాల్లో క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ రోజుల్లో ఎవరికైనా, ఏ వయసు వారికైనా క్యాన్సర్ వచ్చే ముప్పు ఉంది. కొన్ని రకాల క్యాన్సర్లను మనం నిరోధించలేం. అయితే, జీవనశైలి కారణంగా వచ్చే క్యాన్సర్ల ముప్పును కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. మన డైట్‌లో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం మన ఆరోగ్యాన్ని రక్షించడంతో పాటు.. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవడానికి.. మన డైట్‌లో ఎలాంటి ఆహారం చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆకుకూరలు.. పాలకూర, కాలే, స్విస్ చార్డ్ వంటి ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించడానికి సహాయపడతాయి. ఈ పోషకాలు.. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. వాటి పోషకాలను నిలుపుకోవడానికి వాటిని పచ్చిగా సలాడ్‌ల రూపంలో, ఉడికించి తీసుకోండి. (%అఋెస్త్రవ ంశీబతీఎవ – జూఅఇఝుఋఝుఎ)

బెర్రీస్.. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. బెర్రీస్ సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. రోజూ మీ ఆహారంలో బెర్రీస్ కచ్చితంగా తీసుకోవడానికి ట్రై చేయండి.

టొమాటో.. టొమాటోలు లైకోపీన్‌తో నిండి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడుతుంది, ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. ఇవి ప్రోస్టేట్, , ఊపిరితిత్తులు, కడుపు క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తాయి. టొమాటోలను వండడం, ప్రాసెస్ చేయడం వల్ల లైకోపీన్ యొక్క జీవ లభ్యత పెరుగుతుంది, కాబట్టి టొమాటో సాస్, గ్రేవీ రూపంలో తీసుకోండి.







క్రూసిఫరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కూరగాయలలో బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్, స్ప్రౌట్స్, క్యాబేజీ మీ డైట్‌లో చేర్చుకోండి. వీటిలో సల్ఫోరాఫేన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడతాయి. క్యాన్సర్ కణాలతో పోరాడటానికి, వాపును తగ్గించడానికి తోడ్పడతాయి. క్రూసిఫరస్ కూరగాయలలో పోషకాలను కాపాడుకోవడానికి.. వాటిని పచ్చిగా, ఉడికించి తీసుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. బ్రెస్ట్, ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవడానికి గ్రీన్ టీ రోజూ తీసుకోండి.

తృణధాన్యాలు.. బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, హోల్ వీట్ వంటి తృణధాన్యాలలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. మీ డైట్‌లో శుద్ధి చేసిన ధాన్యాలకు బదులుగా తృణధాన్యాలను ఎంచుకోవడం మంచిది.

వెల్లుల్లి.. వెల్లుల్లిలో సల్ఫర్ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి కడుపు, కొలొరెక్టల్ ప్రోస్టేట్ క్యాన్సర్‌లతో సహా అనేక క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడతాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఈ సమ్మేళనాలకు క్యాన్సర్ కణాలను మందగించే, నాశనం చేసే సామర్థ్యం ఉంది.

పసుపు.. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. దీనికి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి.ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి, రొమ్ము, పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. పసుపును కూరలు, స్మూతీస్, మసాలాగా ఉపయోగించండి.

సిట్రస్ పండ్లు.. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయలు, బత్తాయి, కమల వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక పదార్థాలు ఏర్పడకుండా నిరోధిస్తాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సిట్రస్ పండ్లను మీ డైట్‌లో చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు.




# నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గి జుట్టు పెరుగుతుందట..

చుండ్రు.. ఈ సమస్యతో చాలా మంది బాధపడతారు. ఈ సమస్య వచ్చిందంటే చాలు జుట్టు బలహీనమవ్వడమే కాకుండా రాలుతుంటుంది. స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతుంది. మరి చుండ్రుని దూరం చేయాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.




చుండ్రు చాలా చిరాకుగా ఉంటుంది. తలలో ఎక్కువగా దురద ఉంటుంది. దీని వల్ల జుట్టు పాడవుతుంది. అంతేనా, జుట్ట రాలడం దగ్గర్నుంచి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అందులో భాగంగా ఇంట్లోనే దొరికే కొన్ని పదార్థాలతో చుండ్రుని దూరం చేయొచ్చు. అదెలానో చూద్దాం.


కరివేపాకు నీరు.. కరివేపాకు జుట్టు పెరుగుదలకి, జుట్టు నెరసిపోకుండా హెల్ప్ చేస్తుంది. నూనెలో కరివేపాకు వేసి వేడి చేసి ఆ నూనెని జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకు నీరు వాడడం వల్ల చుండ్రుని కూడా దూరం చేస్తుంది. కరివేపాకు రసంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుని దూరం చేస్తాయి.

పసుపు నీరు.. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. పసుపు నీటితో తలని కడిగితే మీ జుట్టుకి లాభాలు ఉన్నాయి. ఇది చుండ్రుని పోగొట్టడంలో హెల్ప్ చేస్తుంది. పచ్చి పసుపుని గ్రైండ్ చేసి నీటిలో వేసి మరిగించి ఆ నీటితో తలని కడగండి.

నిమ్మరసం.. నిమ్మకాయ సహజంగానే చుండ్రుని దూరం చేస్తుంది. నిమ్మరసం చుండ్రుకి ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ఇది చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని పాడు చేస్తుంది. తలలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది.

వేప నీరు.. ఇన్ఫెక్షన్, అలర్జీలను దూరం చేయడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. వేప నీరు చుండ్రుని పోగొడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది జుట్టు మూలాల్లో పేరుకుపోయిన దుమ్ముని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుం ది. తలస్నానం చేసేటప్పుడు ఏదైనా షాంపూ వాడితే మంచిది.

మెంతి నీరు... జుట్టుని మెంతి నీటితో కడిగితే చుండ్రు తగ్గుతుంది. అంతేకాకుండా, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. మెంతులని రాత్రంతా నీటిలో నానబెట్టి పేస్టులా చేయాలి. తర్వాత పేస్టుని జుట్టుకి రాస్తే బలంగా మారడంతో పాటు చుండ్రు దూరమవుతుంది.



# లివర్‌ను ఆరోగ్యంగా ఉంచే.. సూపర్ ఫుడ్స్..!









ప్రపంచ జనాభాలో సుమారు 38% మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలెస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి.

పసుపు..

పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోండి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.

సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికీ సహాయపడతాయి. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా– 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తుంది.

బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.

వాల్‌నట్స్.. వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తీసుకోండి.

# షుగర్ ఉన్నవారు తినొచ్చా..




షుగర్ ఉన్నవారు.. డైట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తియ్యని ఫుడ్స్ తినకూడదని అంటారు. మరి ఖర్జూరాలు తినొచ్చా లేదా అనేది తెలుసుకోండి.

ఖర్జూరంలో ఎన్నో హెల్దీ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, కాపర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా సెలీనియం ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.


మధుమేహం.. ప్రజెంట్ లైఫ్‌లో చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్. ఇది ఈ రోజుల్లో పిల్లల్లోనూ కనిపిస్తుంది. వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. స్వీట్స్ తినడంవల్ల ఈ సమస్య ఎక్కువ అవుతుందనే వాదన ఉంది..

రోజుకి ఎన్ని తినొచ్చు.. నిజానికి ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. దాదాపు 100 గ్రాముల ఖర్జూరంలో 8 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

గ్లైసెమిక్ ఇండెక్స్.. డేట్స్ తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ సమస్యకి ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక స్పైక్స్‌ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వేరే స్వీట్స్‌తో పోలిస్తే డేట్స్ గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది.

తినే ముందు.. ఖర్జూరాలతో అతిగా తీసుకోవద్దు. తక్కువగా తినండి. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.

# పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు మెగాభిమానులు.



# శ్రీలీల ట్రాక్ చూసేందుకు మహిళల ఆసక్తి

ఉస్తాద్ భగస్ సింగ్‌పై హరీష్ శంకర్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. తాజాగా దీని ప్రచారంలో భాగంగా హరీశ్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు వస్తున్న స్పందనపై ఆయన మాట్లాడుతూ.. సెకండ్ హాఫ్‌లో వచ్చే శ్రీలీల ఎపిసోడ్ మహిళా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోందని తెలిపారు. 'నిజం చెప్పాలంటే.. రెండో భాగంలో శ్రీలీల ట్రాక్ చూడటం కోసమే మహిళలు భారీగా థియేటర్లకు వస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను రెండు గంటల పాటు అభిమానులు వారు కోరుకున్నవిధంగా చూసుకోదగ్గ చిత్రమిది. కుటుంబ ప్రేక్షకులందరూ కలిసి ఆస్వాదించేలా ఉంది. నేను ఈ చిత్రం విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను' అని అన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ మూవీలో పవన్‌కు జోడీగా శ్రీలీల, రాశీఖన్నా నటించగా.. పార్త్తీబన్ విలన్ పాత్రలో కనిపించారు.






# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తన పేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధించిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లు, అనామక వ్యక్తులు తన 'మోహన్ లాల్' అనే బ్రాండ్‌ను అక్రమంగా వాడుకోకుండా వెంటనే స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే. కోర్టు గనుక మోహన్ లాల్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, ఆయన అనుమతి లేకుండా ఆయన బొమ్మలతో టీ-షర్టులు అమ్మడం, మీమ్స్‌లో వాణిజ్య ప్రకటనలు జోడించడం లేదా ఆయన గొంతుతో ంఎ వీడియోలు సృష్టించడం వంటివి చట్టరీత్యా నేరాలుగా పరిగణించబడతాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'దృశ్యం 3' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.



# దురంధర్-2కు రజనీకాంత్ ప్రశంసలు



తాజా బ్లాక్‌బస్టర్ 'ధురంధర్ 2'పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనాన్ని చూసి.. ఆదిత్య ధర్ పనితీరును మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆదిత్యను 'బాక్సాఫీస్ కా బాప్' అని ప్రశంసించడమే కాకుండా సినిమా అద్భుతంగా ఉందని రజనీకాంత్ కొనియాడారు. ఈ సందర్భంగా హీరో రణవీర్ సింగ్, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతి భారతీయుడు చూడాల్సిన సినిమా అని అన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తలైవా పోస్ట్‌కు ఆదిత్య ధర్ ఎమోషనల్ రిప్లై పెట్టారు. 'మేమందరం వినోదం అనే పదానికి మీ ఒక్కరినే బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాము. దశాబ్దాలుగా మమ్మల్ని విజిల్స్ వేయించేలా, నవ్వించేలా, భావోద్వేగానికి గురయ్యేలా.. మీరు వినోదానికి అసలైన అర్థం చెప్పారు. ఇప్పటికీ అదే స్టైల్.. అదే గ్రేస్‌తో మీరు చేస్తున్న మ్యాజిక్ అద్భుతం. అలాంటిది మీరు 'ధురందర్ 2'ను తప్పక చూడాల్సిన చిత్రం అని చెప్పడం నా జీవితంలో అతిపెద్ద 'సూపర్‌స్టార్' మూమెంట్‌గా అనిపిస్తోంది. పెద్ద కలలు కనేలా మమ్మల్ని ప్రోత్సహించిన వ్యక్తి నుంచి అందిన ఈ ప్రశంస ఒక వరంలా ఉంది. మీ మాటలకు నా హృదయం ఉప్పొంగుతోంది' అని దర్శకుడు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మార్చి 19న విడుదలైన 'ధురంధర్ 2' చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే రూ.750 కోట్ల మార్కును దాటి రికార్డులు తిరగరాస్తోంది. రజనీకాంత్‌తో పాటు అల్లు అర్జున్, మహేశ్ బాబు, నాగార్జున వంటి ఇతర అగ్ర తారలు కూడా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే.

------

# అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు

సోషల్ మీడియాలో లయన్ పోస్టర్‌పై ఆసక్తి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్టాట్రజీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.